


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

సోమవారం 28 ఏప్రిల్ 2025 పేజీలు 9


## ఆర్డీటీ సేవలు నిలుపుదల చేస్తే..

# పేద ప్రజలపై తీవ్ర ప్రభావం

- ఆర్డీటీ సేవలు సజావుగా సాగేలా చూడాలి
- ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబుకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి లేఖ

**కరువు జిల్లా అనంతపురానికే కాకుండా ఇటు ఆంధ్రప్రదేశ్, అటు తెలంగాణలోని అనేక గ్రామాలకు ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ఓ కల్పతరువు వంటిదని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు.**




పేజీ 3


**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :**

ఆర్డీటీకి ఒక మతం, ఒక ప్రాంతం అనేది లేదని స్పష్టం చేశారు. రాజకీయాలకు సంబంధం లేకుండా పేదల అభ్యున్నతి కోసం రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) అహర్నిశలు కృషి చేస్తోందని చెప్పారు. ఐదున్నర దశాబ్దాలుగా మానవత్వంతో సేవలు అందిస్తున్న ఆర్డీటీ నేడు ప్రమాదంలో పడిపోతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ (ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్) రిజిస్ట్రేషన్‌ను పునరుద్ధరించకపోవడంతో ఆర్డీటీపై ఆధారపడిన ఎంతో మంది జీవితాలు అగమ్యగోచరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా లోపించాయి

### అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షుడు వై మధుసూదన్ రెడ్డి



- డబుల్ ఇంజన్ సర్కార్ ప్రభుత్వంలో రోజుకొక డబుల్ మర్డర్ జరుగుతోంది
- ఇది పిరికిపందల చర్య
- ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ లక్ష్మీనారాయణ హత్య చాలా దారుణం
- దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**అనంతపురం మేజర్ న్యూస్**

కర్నూలు జిల్లా ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య దారుణమని అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం ప్రత్యేకం గా మీడియాతో మాట్లాడారు.


02




## ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ దారుణ హత్య

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :**

గుంతకల్లోని చిప్పగిరి బ్రిడ్జి వద్ద ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్, ఎమ్మార్పీఎస్ రాయలసీమ అధ్యక్షుడు లక్ష్మీనారాయణను ఆదివారం దారుణంగా హత్య చేశారు. లక్ష్మీనారాయణ ఇన్నోవా కారులో వెళుతుండగా గుర్తు తెలియని వ్యక్తులు టిప్పర్తో ఢీకొట్టారు. అనంతరం వేట కొడవళ్లతో దారుణంగా నరికి చంపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :**

మండలంలోని పురాతన బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో కొలువైన ఆదిత్యునికి అర్చకులు ప్రకాష్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం వేకువ జామునే సూర్యనారాయణ స్వామి మూలమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించి, అనంతరం తైలాభిషేకం, సుగంధ పుష్పాల అలంకరణ, విశిష్ట పూజలు జరిపారు. తదుపరి భక్తులకు ఆదిత్యుని దర్శన భాగ్యం కల్పించి, వారి పేరు మీద ప్రత్యేక పూజలు జరిపి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సూర్య భగవానుడి దర్శనార్థం పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అతి పురాతన దేవాలయంగా పేరొందిన సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆదిత్యున్ని ఆదివారం సూర్యుడు ఉదయిస్తున్న సమయాన దర్శించుకుని, ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానునికి తైలాభిషేకం


మిగతా 03 ▸▸




అడ్డగోలు నిర్మాణ పనులు చేపడుతున్న ప్రవేట్ స్కూల్ భవనం

**శ్రీ బసవేశ్వర ఆంగ్ల మాధ్యమ పాఠశాల...**

## అక్రమ నిర్మాణ పనులను ఆపాలి

### ప్రోగ్రెసివ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా డిమాండ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణములోని శ్రీ బసవేశ్వర ఆంగ్ల మాధ్యమ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు చేపడుతోందని, నిర్మాణాలను ఆపి తక్షణమే యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రోగ్రెస ివ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పట్టణ అధ్యక్షులు ఎం హిరణ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఫెడరే షన్ సభ్యులతో కలిసి ఎం హిరణ్య విలేకరులతో మాట్లాడారు. శ్రీ బసవేశ్వర ఆంగ్ల మాధ్యమ పాఠశాల భవన నిర్మాణాలను మద్యం బార్ అండ్ రెస్టారెంట్ పక్కనే కట్టడం ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించడమేనని మండిపడ్డారు. అదేవిధంగా ఉరవకొండ నుంచి గుంతకల్లుకు రాకపోకలు


మిగతా 02 ▸▸

# కొర్రకోడులో భూ రీ సర్వేకు హాజరవుతున్న రీ సర్వే అధికారులు

### రీ సర్వే డిప్యూటీ తాసిల్దారు ప్రసాద్

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు గ్రామంలో ఇటీవల కూటమి ప్రభుత్వం భూ రీ సర్వేను కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందే, కొర్రకోడు గ్రామ రెవిన్యూ నందు భూ విస్తీర్ణము ఎక్కువగా ఉన్నందున ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా భూ రీసర్వే కార్యాలయం నుండి మరియు ఇతర మండలాల నుండి కొర్రకోడు గ్రామంలో జరుగుతున్నటువంటి భూ రీసర్వేకు గ్రామ సర్వేయర్లు హాజరవుతున్నట్లు డిప్యూటీ రీ సర్వే తాసిల్దార్ ప్రసాద్ తెలిపారు. కావున ప్రతి రైతూ తప్పక హాజరై మరియు మీ భూమి హద్దులు చూపించుకొని రీ సర్వే అధికారులకు సహకరించి సర్వే చేయించుకోవాలిని అలాగే ఈ గ్రూపులో ఉన్న రైతులందరూ సమన్వయంతో మిగిలిన రైతులు కూడా తెలియజేసి ఈ భూ రీసర్వే లో రీ సర్వే అధికారులకు రైతు సహకరించాలని తెలిపారు. రైతులందరూ తప్పక హాజరై, మీ భూమి హద్దులు చూపించాలని దశాబ్దాలుగా రైతుల భూముల మధ్య, భూమి గట్లు మధ్య ఉన్నటువంటి భూ సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా కోరారు. రైతులకు 3రోజులు ముందే నోటీసు ద్వారా మరియు ఈ గ్రూప్ నందు రైతులకు తెలియజేస్తారుఅని. రైతులు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు.

# వైసిపి యూత్ అధ్యక్షుడి పెళ్ళికి మెట్టుకు ఆహ్వానం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల పరిధిలోని బ్రహ్మ సముద్రం గ్రామానికి చెందిన కురువ మల్లికార్జున కుమారుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు తేజ వివాహ పత్రికను రాయదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డికి రాయదుర్గం తన స్వగృహం నందు ఆదివారం మల్లికార్జున లోకేష్ గౌడ అందించారు. ఈ సందర్భంగా కనేకల్ మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమస్యలను అడిగి గంట సేపు చర్చించారు. ప్రతి కార్యకర్తకి అండగా ఉంటానని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రాయదుర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి అన్నారని మల్లికార్జున లోకేష్ తెలిపారు.

# కలేకుర్తిలో దుర్గంధం వస్తున్నా పట్టించుకోరా?

### రోడ్డుపైనే మురికి నీరు

### కాలువలు నిర్మించండి సారు..



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని కలేకుర్తి గ్రామం నందు పారిశుద్ధ్యం విలియతాండం ఆడుతుంది ప్రతినిత్యము రద్దీగా తిరిగే మైన్ రోడ్డు దేవాలయం దగ్గరే డ్రైనేజీ కాలవల్లేక మురికి నీరంతా రోడ్డుపైనే ప్రవహిస్తూ ప్రజలు వివిధ రోగాలను భారున పడుతున్నామని ఆ గ్రామస్తులు తెలిపారు. మురికి నీరు దుర్గంధం వలన దోమల వ్యాప్తి చెంది వివిధ రోగాలైన మలేరియా డెంగు తదితర రోగాలను బారిన పడవలసి వస్తుందని ఆ గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ప్రతిసారి తమ గ్రామాలకు వచ్చిన అధికారులకు పారిశుధ్యం పడక వేసిందని మురికి కాలువలు నిర్మించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని నాధుడే లేరని ఆ గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురికి నీరు రోడ్డుపై రాకుండా చూడాలని మురికి కాలువ నిర్మించాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

### ఆర్డీటీ పునరుద్ధరణకు

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి

### ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్ డిమాండ్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం బత్తలపల్లి కనేకల్ హాస్పిటల్స్ ద్వారా వేల మంది మహిళలకు ప్రసవాలు, ప్రజల ఆరోగ్యాలు కాపాడటంలో ఆర్ డి టి సంస్థ ఉన్నత సేవలను అందిస్తోంది. ఎఫ్ సీఆర్ఎ కింద వచ్చే ఫారిన్ నిధులను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం సిగ్గుచేటు, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి, అనంతపురంలోని రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆర్డీటీ కు ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ ఎఫ్సీఆర్ఎ కింద వివిధ దేశాల నుంచి అందే సహాయం పునరుద్ధరణకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని ఓ ప్రకటనలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కావలి కోట్రెష్ డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1969లో విన్సెంట్ ఫెర్రర్, అన్నే ఫెర్రర్ దంపతులచే రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆర్డీటీ జిల్లాలో స్థాపించారని, గ్రామీణ ప్రాంతాల్లోని పేదరికం, బాధలు, అన్యాయాలను నిర్మూలించడానికి, సమాన అవకాశాలు, సంపదను అందరికీ అందించడానికి ఈ ట్రస్ట్ ప్రారంభించారని తెలిపారు. దీని ఏర్పాటు తర్వాత కరువు పీడిత ప్రాంతాల్లో 'ఫుడ్-ఫర్-వర్క్' కార్యక్రమాన్ని ప్రారంభించిందని తద్వారా వేలాదిగా బావులు తవ్వటం, లక్షలాది గృహాల నిర్మాణం, కుష్టు వ్యాధి కేంద్రం స్థాపన వంటి పనులు చేపట్టిందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించి కూలీలను రైతులుగా మార్చడంలో సహాయపడిందని, గ్రామీణ సమాజాల్లో పేదరికం, బాధలు, అన్యాయాలను తొలగించి, సుస్థిర అభివృద్ధి ద్వారా సమాజాన్ని సాధికారపరచడం, మహిళలు, పిల్లలు, వైకల్యం ఉన్న వ్యక్తులు, గిరిజన వర్గాల అభివృద్ధి కోసం ఆర్డీటీ ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. విద్య, వైద్యం, గృహనిర్మాణం, స్థిరమైన జీవనోపాధి, సాంస్కృతిక-క్రీడా కార్యక్రమాల ద్వారా పేదల అభ్యున్నతికి తీవ్రంగా కృషి చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సౌకర్యాలు మెరుగుపరచడానికి మొబైల్ లైబ్రరీలు, ట్యూషన్ స్కూళ్లు ఏర్పాటు చేయడంతోపాటు స్కాలర్షిప్లు అందిస్తోందని పేర్కొన్నారు. బత్తలపల్లి, కల్యాణదుర్గం, కనేకల్లో రెండు సెకండరీ ఆసుపత్రులు, ఒక ప్రైమరీ హెల్త్కేర్ సెంటర్ స్థాపించిందని, రోజువారీ మూడువేల మంది పేదవారు ఈ ఆసుపత్రుల సేవలను ఉపయోగించు కుంటున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఆదాయ ఉత్పత్తి కార్యక్రమాలు, వృత్తి శిక్షణలు, మహిళల భద్రత, సమానత్వం కోసం కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. వైక్యల్యంతో బాధపడుతున్న వారి కోసం కమ్యూనిటీ బేస్డ్ రిహాబిలిటేషన్ సెక్టర్ స్థాపించి, కృత్రిమ అవయవాలు, పునరావాస కేంద్రాలు, ఉపాధి అవకాశాలు అందిస్తున్నదని పేర్కొన్నారు.

ఎకాలజీ సెక్టర్ ద్వారా నీటి, నేల పరిరక్షణ, అటవీకరణ, హార్టికల్చర్ ప్రవేశపెట్టిందని, వేలాది మంది రైతులకు మైక్రో ఇరిగేషన్ వ్యవస్థలు అందించి, సౌర ఫలకాల సహాయంతో స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించి గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణం, రోడ్లు సౌకర్యాలు కల్పించారని తెలిపారు. అనంతపురం జిల్లా రాయలసీమ ప్రాంతాల్లో వెనక అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అనంతపురం, చిత్తూరు, నెల్లూరు జిల్లాల ప్రాంతాల్లో ఆ దాదాపు మూడు గ్రామాల్లో కొనసాగుతుందని వివరించారు. అనంతపురం జిల్లాలో చేపట్టిన సేవ ఏపీతో రాష్ట్రంలోని విస్తరించాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించకపోతే గ్రామ గ్రామాన వాడ వాడనా పేదల పోరాటానికి నాంది పలుకుతారని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నామన్నారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా లోపించాయి

▸▸ మొదటి పేజీ తరువాయి

గుంతకల్లు సమీపంలోని చిప్పగిరి బ్రిడ్జి వద్ద ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ ప్రయాణిస్తున్న కారును టిప్పర్ తో ఢీకొని అనంతరం విచక్షణారహితంగా కొడవళ్లతో దాడి చేసి హత మార్చడం చాలా దారుణమన్నారు. ఇది పూర్తిగా పిరికిపందల దుశ్చర్యగా ఆయన మండిపడ్డారు. డబుల్ ఇంజన్ సర్కార్ ప్రభుత్వంలో రోజుకు ఒక డబ్బులు మర్డర్ జరుగుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా లోపించాయన్నారు. యదేచ్ఛగా దుండగులు ఆయనను అత్యంత దారుణంగా హతమార్చడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### శీ బసవేశ్వర ఆంగ్ల మాధ్యమ పాఠశాల...

# అక్రమ నిర్మాణ పనులను ఆపాలి

▸▸ మొదటి పేజీ తరువాయి



సాగించే ప్రధాన రహదారి ముందు ప్రవేట్ పాఠశాల భవనం నిర్మించడం విద్యార్థులకు అన్ని విధాల ప్రమాదకరమని గుర్తు చేశారు. ప్రధాన రహదారి వెంబడి నిత్యం బస్సులు, ఆటోలు, ఇతరత్రా వాహనాల రద్దీ విపరీతంగా ఉంటుందని, అలాంటి పరిస్థితుల్లో పాఠశాల నిర్వహణకు ఎలా అనుమతులు ఇస్తారని మండల విద్యాశాఖను నిలదీస్తున్నట్లు తెలిపారు. పాఠశాల నిర్మాణ పనులు తక్షణమే ఆపాలని ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేస్తున్నామని, లేదంటే ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు శివ, కుల్లాయి స్వామి, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### మే 4న...

# మాదిగ ఎమ్మెల్యేల ఆత్మీయ అభినందన సభ

### మాదిగ ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై అభినందన సభను జయప్రదం చేయాలని పిలుపు

### మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్ )



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వచ్చేనెల మే 4వ తేదీన మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) ఆధ్వర్యంలో అనంతపురంలోని మాసినేని గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న మాదిగ ఎమ్మెల్యేల ఆత్మీయ అభినందన సభకు జిల్లా వ్యాప్తంగా మాదిగ ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై అభినందన సభను విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగుల సంఘం జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పిలుపునిచ్చారు. అభినందన సభ సమీకరణలో భాగంగా ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎం ఈ ఎఫ్ ) జిల్లా గౌరవ సలహాదారు సాకే భాస్కర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, కర్నూలు జిల్లా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, నందికొట్కూర్ ఎమ్మెల్యే గిత్త జయసూర్య తొలిసారి శాసనసభ్యులుగా ఎంపికై అసెంబ్లీలో అడుగుపెట్టినట్లు గుర్తు చేశారు. మొదటిసారి శాసనసభ్యులుగా ఎంపికైనందుకు వారిని అభినందిస్తూ మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో సత్కరిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాదిగలకిచ్చిన హామీని నెరవేర్చి, వర్గీకరణ అమలు కోసం ఆర్డినెన్స్ జారీ చేయడం మాదిగల అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి చంద్రబాబును, ఎన్డీఏ కూటమి పెద్దలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎం ఈ ఎఫ్ నేతలు మీనుగ భాస్కర్, వంశీ, రామకృష్ణ, అశోక్, ఆదినారాయణ, ఓబులేసు, ప్రసాద్ బాబు, వన్నప్ప, లాల్ ప్రసాద్, డేవిడ్, రాజు, ఆదు, సంపత్ కుమార్, ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీటి సేవలు నిలుపుదల చేస్తే... పేద ప్రజలపై తీవ్ర ప్రభావం

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రధాని మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకుని ఆర్డీటీ సేవలు సజావుగా సాగేలా చూడాలని కోరుతూ లేఖ రాశారు. వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆ లేఖలను విడుదల చేశారు. అందులో ఏముందంటే..“ పేదరిక నిర్మూలన, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, ప్రజలకు విద్య, వైద్యం తదితర రంగాల్లో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సేవా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. 1969లో ఆర్డీటీని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్థాపించగా మానవత్వానికి హద్దులు లేవన్న రీతిలో ఈ సంస్థ సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. 2009లో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ కన్నుమూశాక ఆర్డీటీ నిర్వహణను ఆయన సతీమణి అన్నే ఫెర్రర్ , వారి కుమారుడు మాంఛో ఫెర్రర్ చూస్తున్నారు. ఆర్డీటీ అనేది మతపరమైన, రాజకీయపరమైనది కాదు. ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా దాదాపు 3,500 గ్రామాల్లో గ్రామీణాభివృద్ధి పనులను, కుటుంబాల ఆదాయం పెంచే పనులు చేస్తోంది. ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన 4.5 లక్షలకు పైగా ప్రజలు సేవలందుకుంటున్నారు. విద్య, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, సమాజ ఆరోగ్య అభివృద్ధి కోసం క్రీడలను నిర్వహిస్తోంది. జిల్లా నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు అన్ని ప్రభుత్వ సంస్థల మన్ననను ఆర్డీటీ సంస్థ పొందిందని తెలిపారు. అనంతపురం నగర శివారులో 32 ఎకరాల విస్తీర్ణంతో 2002లో ప్రారంభించిన స్పోర్ట్స్ సెంటర్ (అనంత క్రీడాగ్రామం) క్రికెట్, హాకీ, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్, జూడో, టెన్నిస్ తదితర క్రీడల్లో జాతీయ, అంర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేస్తోందన్నారు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల వారు, వికలాంగులకు వేలసంఖ్యలో పక్కాగృహాలను నిర్మించి ఇచ్చిందన్నారు. ఇప్పటి వరకు 84791 ఇళ్ల నిర్మాణాలు చేపట్టిందన్నారు. ఆర్డీటీలోని కీలకమైన ఆరోగ్యం, మహిళా సాధికారత, పర్యావరణం, పొదుపు సంఘాలు, గ్రామీణ క్రీడలు, పారా ఒలింపిక్స్, దివ్యాంగ సేవలు, ఉపాధికి ఊతమిచ్చే ట్రైనింగ్ ప్రోగ్రాం, స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్స్ సేవల్లోనూ అంతరాయం కలుగుతోంది. ఇలాంటి తరుణంలో దశాబ్దాలుగా ప్రజలకు సేవ చేస్తున్న ఆర్డీటీని రక్షించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీరు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరుతున్నాను. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన మీకు తెలుగు రాష్ట్రాల్లో ఆర్డీటీ అందిస్తున్న సేవలు తెలియనివి కావని భావిస్తున్నాను. తక్షణమే ఆర్డీటీ సేవలు పునరుద్ధరించేలా, ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ పునరుద్ధరణ కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నాను” అని లేఖలో పేర్కొన్నారు.



## ఎంఎంహళ్లి లో ప్రీమియర్ లీగ్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్

**కూడేరు మేజర్ న్యూస్:** ఎంఎంహళ్లి తెలుగు యువత ఆధ్వర్యంలో మండల స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీల్లో భాగంగా టీడీపీ నాయకులు ఆదివారం మ్యాచ్ ముగింపు కార్యక్రమానికి హాజరై బహుమతులు ప్రధానం చేశారు. ఫైనల్ మ్యాచ్ ఎం ఎం హళ్లి, ఉరవకొండ ఆడగా ఉరవకొండ టీమ్ గెలిచింది. మ్యాచ్ చూడడానికి జనాలు భారీగా రావడంతో డీలర్ల సంఘం అధ్యక్షులు రాజు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామం లో ప్రతియేటా ఆటల పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో సంప్రదాయాలకు అనుగుణంగా ఆటలపోటీలను ఏర్పాటు చేయటం మాకు గర్వకారణమన్నారు. .గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా స్నేహ పూర్వకంగా పోటీల్లో పాల్గొని క్రీడాకారులు బాగా రాణించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం అధ్యక్షులు రాజు,జయపురం సంగప్ప,జి వన్నూరుస్వామి, పి అక్కులన్న, అఖిల్, కొండా, బ్రహ్మయ్య, జయపురం పరందామా, ఎంపీ అక్కులప్ప,ఏటీఎమ్ అక్కులప్ప, పోతులూరి తదితరులు పాల్గొన్నారు.



# బీసీల పట్ల చిత్తశుద్ధి లేని కూటమి ప్రభుత్వం..

### ప్రజాస్వామ్య మహా ర్యాలీని అడ్డుకోవడం హేయమైన చర్య

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ బాబు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** బీసీల పట్ల కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు విబి భాస్కరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు రక్షణ చట్టం కల్పిస్తామని మేనిఫెస్టోలో చేర్చడంతోనే చేతులు దులుపుకుందని, బీసీలకు రక్షణ చట్టం కల్పించాలని.. ఓబీసీ కులజన గణన వెంటనే చేపట్టాలని.. 33 శాతం మహిళా రిజర్వేషన్లు బీసీ మహిళల వాటా స్పష్టం చేయాలని విజయవాడలో నిర్వహించిన ప్రజాస్వామ్య మహా ర్యాలీని కూటమి ప్రభుత్వం అడ్డుకోవడం హేయమైన చర్య అన్నారు. బీసీల గలం వినిపిస్తూ ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు ను అరెస్టు చేయడం దుర్మార్గ చర్యగా భావిస్తున్నామన్నారు. 70 సంవత్సరాల ఆ పెద్దాయనను పోలీసులు అరెస్టు చేసిన తీరును తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రం లో అక్కడ ప్రభుత్వ ఓబిసి కుల జనన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తుంటే ఆంధ్రప్రదేశ్లో బీసీల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. బీసీల పట్ల కపట ప్రేమ చూపితే మూల్యం చెల్లించుకోక తప్పదని భాస్కర్ బాబు హెచ్చ రించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అనంతపురం జిల్లా సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు జిల్లా కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## భారతీయ పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** భారతీయ పర్యటకులపై ఉగ్ర దాడి పిరికిపంద చర్య అని బీమ్ సేవా సమితి సభ్యులు అన్నారు. : ఇటీవలే పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఉగ్రవాదులు దాడికి నిరసనగా మండలం లోని మురడి గ్రామంలో బీమ్ సేవా సమితి వ్యవస్థాపకులు బసవరాజు, ఏసప్ప, సంతోష్ హేమంత్ జయచంద్ర, కొల్లారప్ప ఓబయ్య, ఆనంద్, పెద్దవన్నూరప్ప, చిన్న తిప్పేస్వామి, రంగేష్ తదితరులు గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, ఉగ్రవాదుల్ని హతమార్చాలని నినాదాలు చేశారు.

# దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కమ్యూనిస్టు ఉద్యమం కీలకం

### – సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** బ్రిటిష్ వాళ్లను తరిమికొట్టి దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించడంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) ఉద్యమం, కీలక పాత్ర పోషించిందని జిల్లా కార్యదర్శి సి. జాఫర్ తెలిపారు. ఆదివారము నగర శివారు ప్రాంతాల్లో ఉన్న నవయుగ కాలనీ శాఖ ప్రథమ సిపిఐ మహాసభ శాఖ కార్యదర్శి రాజు అధ్యక్షతన జరిగింది. దాదాపు 300మంది ప్రజానీకం పాల్గొన్నారు. ముందుగా సిపిఐ జెండాను జాఫర్ ఆవిష్కరించారు. అనంతరం జాఫర్ మాట్లాడుతూ దేశంలో మోడిపాలన అభివృద్ధివైపు కాకుండా మతం పేరుతో ప్రజలను విచ్చిన కరంగాసగ్తుందిని, రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి రైతులను నడ్డి విరుస్తున్నారని, ముస్లిం వ్యతరేక చట్టలు తీసుకొచ్చి వారి హక్కులను హరించి వేస్తు న్నారని అవేదనవ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సైతం పార్లమెంట్ వేదికగా అవమానకర వాక్యాలు చేయడం బాధకరమన్నారు. నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు మాట్లాడుతూ ..–నగరంలో డంపింగ్ యాడ్ సమస్య వల్ల ప్రజలు ఆనారోగ్య పాలవుతున్నా పాలకులు పటిపాటనటుగా వ్యాహరించడం సరికాదనీ,డంపింగ్ యడ్ సమస్య పరిష్కరం చూపక పోతే పాలకులు ఇంటి ముందు చెత్తతో నిరసన చేపటాల్సింది వస్తుందని హెచ్చరించారు. నగరపాలక సంస్థలు భూములు ఆక్రమం అధికారులు స్పందన లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు బి.రమణ, కె.అల్లీఫేరా, కార్యవర్గ సభ్యులు చాందు బాష, శ్రీనివాస్, మున్నాఫ్ ఏ ఐ వై ఎఫ్ నగర్ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు. నవయుగకాలని ప్రథమ మహసభ సందర్భంగా నుతాన కార్యవర్గనీ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు ప్రకటించారు నూతన కార్యదర్శిగా జి.రాజు సహాయ కార్యదర్శి సి.హరి, ఎస్ . జాఫర్ తోపాటు 21మందిని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్ల తెలిపారు.

## అన్నదానంలో పాల్గొన్న వైసిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల కేంద్రంలోని శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయము నందు అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా శ్రీ చిక్కనేశ్వర స్వామికి మెట్టు గోవిందరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరేంపల్లి శ్రీనివాసులు, గోవిందు, గోపాల్ సాయి బాలాజీ రైస్ మిల్ వారి ఆధ్వర్యంలో ఈయన దాని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయాన్నే స్వామివారికి గంగపూజ, వివిధ అభిషేకాలు, రుద్రాభిషేకం, ఆకు పూజ, మహా మంగళహారతి వివిధ పూజలు నిర్వహించినట్లు వీరేష్ స్వామి తెలిపారు. ఈయన తన కార్యక్రమంలో సుమారు 500 మంది పాల్గొన్నారు.

# బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

▸▸ మొదటి పేజీ తరువాయి



జరిపి విశిష్ట పూజలు ఆచరిస్తే ఆయురారోగ్యాలు ప్రాప్తిస్తాయని ఇక్కడి భక్తుల విశ్వాసం. అయితే స్వామి దివ్య దర్శనం కోసం ప్రతి ఆదివారం జిల్లాలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు విశేషంగా తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకోవడం ఇక్కడి ఆనవాయితీ. సూర్య దేవాలయం చెంతనే కొలువు దీరిన మహా శివునికి అర్చకులు మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగ రూపంలో వెలసిన పరమేశ్వరునికి ఉదయాన్నే రుద్రాభిషేకం, పుష్పాలంకరణ, విశిష్ట పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు భక్తులకు మహా శివుని దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మహా శివుని దర్శించుకుని స్వామి ఆశీర్వచనం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు దయకుల పాల్గొన్నారు.

## ముస్లిం చిన్నారులకు ఉచిత ఖత్నా

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** గఫూర్ కాలనిలో ,జాతీయ బహుళార్థక సంక్షేమ సంఘం ఆధ్వర్యంల ,డా కె యస్ ఏ ఆర్ గఫూర్ హాస్పిటల్స్, మెడికల్ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో సుమారు 60 మంది ముస్లిం చిన్నారులకు ఉచిత ఖత్న చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ అలైడ్ హెల్త్ కేర్ ప్రొఫైసినల్ కౌన్సిల్ అసోషియన్ గౌరవ అధ్యక్షుడు డా అబ్దుల్ రజాక్ గఫూర్ పాల్గొని ముస్లిం చిన్నారులకు సుమారు 60 మంది పిల్లలకు ఉచితముగా ఖత్న నిర్వహించారు .ఈ కార్యక్రమం ఖర్చుతో కూడుకొన్నది కావున బీద ముస్లింలు నిర్వహించుటకు ఇబ్బందులు పడుతున్నారు కావున వీరిని దృష్టి పెట్టుకొని పెదముస్లిములకు ఊరట కల్పించారు ఈ కార్యక్రమంలో డా బాషా ,డా ఆరోహి , షాకిర్ కనేకల్లు, మదార్ వలి ఇంజినీరింగ్ వర్క్స్, షామీర్ , మైనార్టీ నాయకులు యం ఐ యం బాషా , షైక్ నిజాం, జాకీర్ ,షౌకత్ కాలనీవాసులు పాల్గొన్నారు.





# ఆర్డిటి సంస్థకు ఎఫ్‌ఆర్‌సిఏ అనుమతులను పునరుద్ధరించాలి

## రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి రాంభూపాల్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో కరువు, పేదరిక నిర్మూలన, విద్య ,వైద్య రంగాలలో ప్రజలకు విశేష సేవలందిస్తున్న ఆర్ డి టి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఆర్ సిఏ అనుమతులను వెంటనే పునరుద్ధరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి రాంభూపాల్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పెన్షనర్స్ భవన్ లో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆర్డీటి సంస్థ సేవలు–ఆటంకాలు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా నిత్యం కరువులు, వలసలు, ఆత్మహత్యలు, విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాలకు దూరంగా ఉన్న దళిత, గిరిజన, బడుగుల జీవితాల్లో మార్పు తీసుకు రావడం కోసం మన జిల్లా కు 1969 లో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా ఎన్నో విప్లవాత్మక మైన అభివృద్ధిని ప్రజల, ప్రభుత్వాలు, దాతల సహకారంతో చేశారన్నారు. సెమి గవర్నమెంట్ లాగా ఆర్డీటి సేవలు. వివిధ సంస్థలు, దాతల సహకారంతో చేస్తున్న సేవలు విస్తరించడమే కాకుండా ప్రపంచ గుర్తింపు తెచ్చిందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం సేవ సంస్థలపై దాడిని పెంచిందని, ఎఫ్సీఆర్ఏ చట్ట సవరణను తెచ్చి ఆర్డీటి సంస్థకు వస్తున్న నిధులకు ఆంక్షలు ఊహించడం పేదలకు సేవలు అందకుండా చేయడమే అన్నారు.లబ్దిదారులు కుల, మతాలకతీతకంగా సేవలు అందిస్తున్న ఆర్డీటి సంస్థ ను మత ప్రచారాలకు, మత మార్పిడులు చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేసి పేదలు, దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు ఇస్తున్న సేవలకు దూరం చేయడం సరైంది కాదన్నారు. కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఆర్డీటి నిధులను, పునరుద్దరణ కోసం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డు డిప్యూటి కలెక్టర్ డి.గోవిందరాజులు, మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్.ఎం బాషా, ఎస్సీ,ఎస్టీ జెఏసి నాయకులు సాకె హరి, జిల్లా విజిలెన్సు మానిటరింగ్ కమిటి సభ్యులు నెరమెట్ల ఎల్లన్న, కెవిపిఎస్ రాష్ట్ర ఆధ్యక్షులు ఓ. నల్లప్ప, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. కృష్ణమూర్తి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్ర శేఖర్రెడ్డి, మాల మహానాడు ఓబిలేసు తదితరులు పాల్గొన్నారు.

### సొల్లాపురంలో

# నీటి సమస్య తీర్చండి

**విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉంది**

**తాత్కాలికంగా ట్యాంకర్లతో రోజు నీరు అందించండి**

**శ్రీరామ రెడ్డి పథకం కార్మికుల జీతాలు చెల్లించండి**

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం కార్మికులు జీతాలు చెల్లించలేదని విధులకు బహిష్కరించారు. దీనివలన సొల్లాపురము గ్రామమునకు త్రాగునీరు లేక ఆ గ్రామస్తులు విలవిలలాడుతున్నారు. నూతనంగా నిర్మించిన దేవాలయంలో సీతారామాంజనేయులు విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఉన్నాయని కనీసం తాత్కాలికంగా 20 ట్యాంకర్లతో ప్రతిరోజు నీటిని సరఫరా చేయాలని ఆ గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి జై చంద్ర రెడ్డి మాట్లాడుతూ సొల్లాపురం గ్రామం నందు నీటి సమస్య తీవ్రంగా ఉందని శ్రీరామ రెడ్డి నీటి పథకం కార్మికులకు కోట్ల రూపాయలు బకాయి ఉన్నందున ఈ సమస్య ఏర్పడిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మరియు



ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ జిల్లా కలెక్టర్ స్పందించి శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి పథకం కార్మికులకు చెల్లించవలసిన కోట్ల రూపాయలు చెల్లించి నీటి సమస్యను తీర్చాలని కోరుతున్నారు. రోజు కార్మికులకు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వేయించిన బోరులోనే వాడుకుంటున్నామన్నారు. అలాగే స్వచ్ఛందంగా డాక్టర్ నీలకంఠారెడ్డి ఫిల్టర్ నీరు అందిస్తున్నారు. ఫిల్టర్ నీరు అందించేందుకు మెయింటెనెన్స్ మనిషికి ఇచ్చేందుకు బిందెకు ఐదు రూపాయల మాత్రమే తీసుకుంటూ ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు. నీటి ఎద్దడి వలన రేయింపగలు ఈ ఫిల్టర్ నీరు వద్ద బారులు తీరి ప్రజలు కొట్లాడుతున్నారన్నారు. అధికారులు స్పందించి దేవాలయం కార్యక్రమం ఉన్నందున కనీసం ట్యాంకర్ తోనైనా సొల్లాపుర గ్రామాలకు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గుంతకల్లప్ప ఫంక్షన్ హాల్ లో ఏఐటియుసి నియోజకవర్గ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి మహేష్ అధ్యక్షత వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రాజారెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వికె కృష్ణుడు, ఏఐటియుసి మండల అధ్యక్షులు, కోశాధికారి సురేష్, ఈశ్వరయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోనే గుంతకల్లు మండలంలోని 600 మంది పైచిలుకగా ఉన్న హమాలీలు ఉన్నారు. ఇంత పెద్ద గా జిల్లాలో ఎక్కడ లేరు ఉన్న కార్మికులు అట్టడుగున వర్గాలంటే సరిపోని వారు వారిని కిందికి తొక్కి పడేస్తున్నారని అసంఘటిత రంగంలో పనిచేసేవారు గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణంలో పని చేసుకుంటూ వారి సంక్షేమం కోసం కుటుంబాన్ని పోషించుకుంటున్నారు అని అన్నారు. అందుకే వారికి సంక్షేమ బోర్డును కల్పించాలని ప్రభుత్వం అప్పట్లో భవన నిర్మాణ కార్మికులు చనిపోతే ఆరు లక్షల రూపాయలు వస్తుండేది, ఇప్పుడు 60 రూపాయలు కూడా రావని ఆయన ఎద్దేవా చేశారు. ఇలాంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి రెడ్ కార్పొరేట్ పరుస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చింది అందువల్లే సంక్షేమ బోర్డును ఏర్పాటు హమాలీలకు కావలసిన హక్కులను సాధించాలని, రోజుకు 1200 రూపాయలు ఉంటేనే కుటుంబం గడుస్తుందని దీనిపై కూడా పార్లమెంట్లో చెప్పడం జరిగింది. సంక్షేమ బోర్డులు వస్తే మన కుటుంబం కూడా బాగుపడతాయని అన్నారు. కార్మిక సంఘాలు ఏర్పడి 45 సంవత్సరాల నుండి ఏఐటీయూసీ పార్టీలో కొనసాగుతున్న హమాలీలు ఐదుసార్లు మున్సిపాలిటీ కౌన్సిలర్లుగా గెలిపించుకున్నారు. వీటిలో మిల్ హమాలీలు యూనియన్లు, బస్టాండ్ యూనియన్లు, గడేకల్ యూనియన్ లో ఈ విధంగా ఏర్పడి ఆ సంఘం గౌరవం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. హమాలీల సంఘం ఆవిర్భవించి 45 ఏళ్లు ఏర్పడి అయ్యింది కష్టజీవులు



కార్మికులు గుంతకల్లునే కాదు జిల్లాలో కూడా హమాలీలు రైతులకు ఉపయోగపడుతున్నారని ప్రతి ఊర్లో ఏఐటీయూసీ యూనియన్ లో 150 మంది హమాలీలు ఏఐటియులకి చేరడం జరిగింది. ఫలగమ లో ముస్లింలు సాహసించి కొంతమందిని కాపాడారు అలాగే మహారాష్ట్ర కూడా కొంతమందిని కాపాడారు నీ అన్నారు. ఈ సదస్సు ఉద్దేశం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి సమగ్రవంతంగా చట్టం చేయాలని గుంతకల్ నియోజకవర్గం సదస్సు జిల్లాలో ప్రతి హమాలీలకు అందరికీ ఆదర్శంగా ఉండాలని ఆయన అన్నారు. వెస్ట్ గుంతకల్లు నుంచి హమాలీల 150మంది చేరడం జరిగింది. అలాగే సివిల్ సప్లై నుండి 13 మంది, అలాగే లోడింగ్ హమాలీలు పదిమంది ఏఐటీయూసీల చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు బి గోవిందు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ సహాయ కార్యదర్శి ఎస్ఎండీ గౌస్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్, ప్రజానాట్యమండలి నాయకులు కొల్లాయి స్వామి, రైతు సంఘం జిల్లా దేవేంద్ర, హమాలి యూనియన్ నాయకులు, హమాలీలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘానికి

# రాజీనామా చేసిన విద్యార్థి సంఘం నాయకులు




**హిందూపురం మేజర్ న్యూస్:**

ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘానికి ఆదివారం పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, కార్యదర్శి తరుణ్ , పట్టణ నాయకులు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు కార్యదర్శి తరుణ్ ,చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘానికి రాజీనామా చేసినట్టు తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో దాదాపుగా ఎనిమిది సంవత్సరాలపాటు అనేక పోరాటాల్లో భాగస్వామ్యులయ్యామని తెలిపారు గత రెండు నెలల కిందట ఎస్ఎఫ్ఐ టౌన్ కమిటీ సమావేశం నిర్వహించి ఈ కమిటీని వచ్చే సంవత్సరం వరకు కొనసాగించాలి అని సమావేశం తీర్మానం చేసిన దానిని పరిగణలోకి తీసుకోకుండా మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా జిల్లా అధ్యక్షుడు వీరేష్ సొంత నిర్ణయాలు తీసుకొని ఈ కమిటీని కాదని కొత్త పట్టణ కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేసి దానిద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మేము చాలాసార్లు పాత కమిటీ ఇక్కడ ఉంది అని చెప్పిన దానిని ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా తనకు ఇష్టం వచ్చిన విధంగా వ్యవహరించారు. ఎన్నిసార్లు కాల్ చేసినా స్పందించలేదు. ఈ విధంగా చేస్తున్నారని సిపిఎం దృష్టికి తీసుకువెళ్లిన వాళ్లు కూడా స్పందించకుండా మా పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అంటే ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేస్తుందని భావించాము .ఈ విధంగా ఏకపక్ష నిర్ణయాలు కూడా ఎస్ఎఫ్ఐ లో ఉంటాయని తెలిసాయి కనుక ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘానికి అదేవిధంగా సిపిఎం సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నామని పత్రికా ప్రకటనల ద్వారా తెలియజేస్తున్నాము .ఇకపై ఎస్ఎఫ్ఐ సంఘానికి మాకు ఎలాంటి సంబంధం లేదని తెలుపుతున్నాము. రాబోవు రోజుల్లో విద్యార్థి సమస్యలు పరిష్కారానికి నిజాయితీగా పోరాటం చేస్తున్న విద్యార్థి సంఘంలో చేరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు హుసేన్ ,ఆరిఫ్ ,రోహిత్, జశ్వంత్ ,పవన్ ,లిఖిత్ ,అఫ్రిద్ పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా

# అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించాలి



**విడపనకల్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలుకు ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా వేసవి సెలవులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని రాష్ట్ర బిజెపి గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు కేశవనాయక్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కేశవనాయక్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎండలు తీవ్రంగా 40డిగ్రీలు నుండి 43డిగ్రీలు వరకు ఉన్నాయని, వేడి గాలులు వీచి చిన్నపిల్లలకు వడదెబ్బ తగిలే అవకాశాలు ఉన్నాయని, వేసవికాలం దృష్టిలో ఉంచుకొని చిన్నపిల్లల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వ పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించిన మాదిరిగా అంగన్వాడి కేంద్రాల కు కూడా వేసవి సెలవులు ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## అలరించిన పౌరాణిక నాటక ప్రదర్శన



పామిడి. మేజర్ న్యూస్: గుంతకల్ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో శనివారం రాత్రి ప్రభుత్వ సృజనాత్మక తెలుగు భాష సాంస్కృతిక శాఖ సహాయ సహకారంతో పామిడి స్వరరాగ నాటక కళా సమితి ఉచిత శిక్షణాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన పౌరాణిక రంగస్థల నాటక ప్రదర్శన ఎంతో అలరించినది. సుధాకర్ మస్తాన్ గోవిందు పుల్లన్న రామాంజనేయులు వీరభద్ర తదితరులు తమ గాన మాదుర్యములచే ఆలపించి నటించడంతో ప్రజలను ఎంతో ఆకట్టుకుని అలరించినది. అంజనేయరాజు దేవరాజు శివ తదితరులు సంగీతాన్ని అందించారు. ఈ సందర్భంగా పామిడి స్వరరాగ నాటక కళా సమితి ఉచిత శిక్ష ఆలయం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం దేవరాజు మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రభావం వల్ల పౌరాణిక రంగస్థలం నాటకాలు కనుమోరుగు అవుతున్నందున కళాకారులు జీవితాలు దుర్భర జీవితాన్ని కష్టతరమైనది. ఆదుకునే భాగంగా కలలను భావితరాలకు అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత అన్నారు కళాకారులను సృజనాత్మక తెలుగు భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత నాటక ప్రదర్శనలు మంజూరు చేసింది అన్నారు. ప్రభుత్వానికి మా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## ఆర్డిటికు నిధుల నిలుపుదల చేయడమంటే.. అనంత ప్రజలను పేదరికంలో నెట్టేయడమే?

### – కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థకు ఎఫ్ఆర్‌సిఏ రెన్యువల్ చేయాలి

### – ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో కరువు, పేదరిక నిర్మూలన, విద్య, వైద్య రంగాలలో ప్రజలకు విశేష సేవలను అందించి... సేవల ద్వారా జిల్లా ప్రజల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన... ఆర్డిటి సంస్థకు విదేశాలనుంచి వచ్చే విరాళాలను రాకుండా కేంద్ర ప్రభుత్వం ఎఫ్ ఆర్ సి ఏ ను రెన్యువల్ చేయకపోవడం అన్యాయమని ఎం. ఎస్. ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా పేదరికం చూసి చలించిపోయి 1969లో ఆర్ డి టి సంస్థను ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్థాపించి... ఇల్లు లేని నిరుపేదలకు పక్కా గృహాలు, చదువుకు పేదరికం అడ్డు కాకూడదని.. గ్రామంలో పాఠశాలలు ఏర్పాటు, పేదలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రులు నిర్మించారని, పొదుపు సంఘాలను స్థాపించి కుటుంబ ఆర్థిక ఆదాయం పెరగడానికి ఆర్ డి టి సంస్థ ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్ ఆర్ సి ఏ రెన్యువల్ చేయకపోవడం అంటే, అనంతపురం జిల్లాలోని పేద ఎస్సీ, ఎస్టీ ప్రజలను మరింత పేదరికం లోకి నెట్టి వేయడమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలో ప్రధాని తో చర్చించి ఆర్డిటి సంస్థకు ఎఫ్ ఆర్ సి ఏ రెన్యువల్ చేసేలా చొరవ చూపాలని కోరారు.

## ఐదేళ్ల మామిడి.. అల్ల నేరేడు చెట్లు నరికివేత..

### – భోరున విలపించిన రైతన్న



నల్లమాడ, మేజర్ న్యూస్ : ఐదు సంవత్సరాలుగా కన్న బిడ్డల కన్నా అమితంగా చూసుకున్న మామిడి.. అల్ల నేరేడు చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేయడం తో ఆ రైతు వేదన వర్ణనాతీ తమైంది. వివరాల్లోకి వెళితే మండలంలోని దొన్నికోట పంచాయతీలో గూడమే కలపల్లి గ్రామానికి చెందిన దేరంగుల రమణ రెండు ఎకరాలలో మామిడి అల్లనేరేడు ఇతర చెట్లను పెంచు కుంటున్నారు. ఐదు సంవత్సరాలుగా పిల్లల కన్నా వాటి సంరక్షించి పెంచి పెద్ద చేసుకున్నానని ఈ చెట్లు పెద్ద చేసుకోవడానికి ట్యాంకర్ల ద్వారానే నీటిని తెప్పించుకుని సంరక్షించు కున్నట్లు తెలిపారు. తన వ్యవసాయ పొలం వద్దకు ఉదయాన్నే వెళ్లి చూసేసరికి 75 చెట్లు విచక్షణారహితంగా నరికి వేయడం జరిగిందన్నారు. జరిగిన విషయాన్ని గ్రామస్తులకు తెలియజేయడంతో పాటు, నల్లమాడ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సంఘటనకు పాల్పడిన వారిని గుర్తించి న్యాయం చేయాలని ఆయన బోరున వినిపించారు. ఇలాంటి సంఘటనకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## నేటి నుంచి గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాలు

లేపాక్షి, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో నేటి నుంచి (సోమవారం) జూన్ 6 తేదీ వరకు 40 రోజు లు వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి సి.జయసింహరాజు తెలిపారు. వేసవి శిక్షణ శిబిరం నందు విద్యార్థిని, విద్యార్థులకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంథాలయంలో కథల పుస్తకాలు ,ఆట వస్తువులు, క్యారం బోర్డు, వ్యాసరచన పోటీలు నిర్వహించబడునని, శిక్షణ శిబిరాల నందు విద్యార్థులు సద్వినియోగ పరచుకోవాలి పిలుపునిచ్చారు.

# లక్ష్య సాధనలో పుస్తకాల తోడ్పాటు కీలకం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ తమ అనుకున్న లక్ష్యాన్ని సాధించే విషయంలో పుస్తకాల నుండి అందే తోడ్పాటు చాలా కీలకమని ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రంగస్వామి తెలియజేశారు.జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న జెవివి పుస్తక వారోత్సవాలలో భాగంగా ఆదివారం 5వ రోజు ఆర్ట్స్ కళాశాల మైదానం ముఖద్వారం వద్ద ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాటి మహనీయులు మనకు అందించిన ఎంతో విలువైన సమాచారం పుస్తకాలలో దాగి ఉందని పుస్తకాలు చదవడం ద్వారానే మనం దానిని తెలుసుకోవచ్చని అన్నారు. ఈమధ్య కాలంలో వచ్చిన సివిల్స్ ఫలితాలలో ఎన్నికైన ఎక్కువ మంది అభ్యర్థులు పుస్తకాలను చదవడం ద్వారానే ఇది సాధ్యమైందని చెప్పారని గుర్తు చేశారు. దీన్ని బట్టి చూస్తే పుస్తకాలు యొక్క ప్రాధాన్యత ఎంత గొప్పదో మనకు అర్థమవుతుందని తెలియజేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిరోజు 12 గంటల పాటు పుస్తక పఠనం చేసేవారని అలాంటి మహనీయులను అనుసరించి మనం కూడా పుస్తకాలను చదవడం అలవర్చుకొని రాబోయే తరాలకు కూడా దాన్ని అలవాటుగా చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రజలలో పుస్తక పఠనం అభ్యసనం తగ్గుతున్నందువల్ల ఇది సరైన పరిణామం కాదని అంతర్జాతీయ సంస్థ యునెస్కో 1995లో ఏప్రిల్ 23ను ప్రపంచ పుస్తక దినోత్సవం గా ప్రకటించిందని ఆ రోజు నుంచి ఏప్రిల్ 23న ప్రపంచ పుస్తక దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని ధర్మవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పొలిటికల్ సైన్స్ లెక్చరర్ డాక్టర్ ఎం.గోపాల్ నాయక్ తెలియజేశారు. ఎస్కేయూ మాజీ వైస్ ఛాన్సలర్ కె. హుస్సేన్ రెడ్డి,ధర్మవరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.ప్రభాకర్ రెడ్డి,డాక్టర్ కొండయ్య,న్యాయవాది రసూల్ వంటి వారు ఈరోజు పుస్తక ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు రామిరెడ్డి, వీరరాజు విరుపాక్షి,తిరుపాలు,ప్రసాద్ రెడ్డి, రాధాకృష్ణ, ప్రసాద్,బాబ్జాన్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## భయం గుప్పిట్లో ఉరవకొండ 108 సిబ్బంది



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఉరవకొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో 108 సిబ్బంది భయం గుప్పెట్లో తమ జీవితాలను గడుపుతున్నారు. గతంలో కేటాయించిన గదిని కాకుండా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సూపరింటెండెంట్ వారిపై కక్ష సాధింపు చర్యలలో భాగంగా మార్చురీకి అత్యంత సమీపంలో కనీస వసతులు లేని గదిని కేటాయించారు. నిత్యం అందులో పాముల సంచారంతో వారు దిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. అత్యవసర సమయాలలో ఇతరులకు వైద్య చికిత్సలు అందించే క్రమంలో ఎంతో శ్రమతో కూడిన వ్యవహారంతో వారు విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారిపట్ల కనీస కనికరం లేని సదరు ఉన్నతాధికారి మార్చురీకి అత్యంత సమీపంలో వారికి గదిని కేటాయించడంతో నిత్యం అందులో పాముల సంచారం క్రిమి కీటకాల సంచారంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలోని మూడవ ఫ్లోర్ మొత్తం ఖాళీగా ఉన్నప్పటికీ వారికి అందులో గదిని కేటాయించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. గత రెండు రోజులలో ఒక నాగుపామును, ఒక రక్తపింజరిని చంపామని 108 సిబ్బంది వాపోతున్నారు. పేద ప్రజల ప్రాణాలను కాపాడే తమపై ఇంతటి నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న అధికారులు కనువిప్పు కలిగించుకొని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## మత్స్యకారుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం...



శింగనమల,మేజర్ న్యూస్ : మత్స్యకారుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని బెస్తసంఘం శింగనమల నియోజకవర్గ నాయకులు బెస్త నారాయణ స్వామి తెలియజేశారు.బెస్తసంఘం ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించే వారన్నారు. మత్స్యకారుల ఆర్థిక ఇబ్బందులను గుర్తించిన సీఎం చంద్రబాబు నాయుడు గత ఎన్నికల ముందు చేపల వేట నిషేధ సయమంలో ఇచ్చే ఆర్థిక సాయం రూ.10 వేలను రెట్టింపు చేస్తూ రూ.20 వేలు అందిస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.20 వేల చొప్పున రూ.259 కోట్లను అందజేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.217 జీఓను రద్దు చేయడం శుభ పరిణామం అని తెలియజేశారు.ఈకార్యక్రమంలో బెస్తసంఘం నాయకులు, మత్స్యకార సంఘం నాయకులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత శక్తి యాప్ లక్ష్యం



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయిజిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శక్తి టీం నోడల్ అధికారి మహిళా పిఎస్ డిఎస్పి ఆదినారాయణ పర్యవేక్షణలో ఆదివారం శక్తి యాప్ పై అవగాహన నిర్వహిస్తున్నారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రారంభించిన శక్తి యాప్ అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. అత్యవసర సమయంలో ఒకే బటన్ ప్రెస్ చేయగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరుతుంది. ఈ యాప్ అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల్లో యాప్ ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయడం, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో పాటు, అత్యవసర సేవలు అందించేందుకు ఇది ఎంతో మేలైన సాధనమని పేర్కొన్నారు. బస్టాండు రైల్వే స్టేషన్, జన సంచారం ఉన్న ప్రదేశాలలో శక్తి బృందాలు పర్యటించి ప్రతీ యువతి, మహిళా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తూ ముందుకు వెళ్తున్నారు అత్యవసర సమయంలో ఇది మన రక్షణకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని" మన భద్రత మన చేతుల్లోనే ఉంది" మహిళలకు బాలికలకు తెలియజేశారు.

## టిడిపి కార్యకర్తలకు భరోసా.... ప్రమాద బీమా

### – ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం ఎమ్మెల్యే శ్రీ దగ్గుపాటి ప్రసాద్ నాయకత్వం లో 10వ డివిజన్ బూత్ 223లో సభ్యత్వం కార్డుల పంపిణీ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపి పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు నారా లోకేష్ రూ .5 లక్షల ప్రమాద బీమా కల్పించారన్నారు. కార్యకర్తకు భరోసాగా నిలవడం గొప్ప విషయం అని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం కూటమి ప్రభుత్వం చేస్తూ ఉన్నదన్నారు. గత వైసిపి ప్రభుత్వం కేవలం అధికారం అంటే దోచుకోవడం అన్నదే అన్న తరహాలో నకిలీ మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేయడం జరిగిందన్నారు. నిత్యం అసత్యాలు, అసాంఘిక కార్యకలాపాలతో పాలన చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గంజాయికి అడ్రస్ గా మార్చి యువతను చెడు దారికి, బానిసలుగా చేసి ఆడుకున్నారన్నారు. వైసిపి ప్రముఖులు మద్యం కుంభకోణంలో కూరుకుపోయారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ కంటా దేవి, రమాదేవి, ఆది, చందు, నాగరాజు, శంకరమ్మ, వనజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మానస నృత్య కళా కేంద్రం వార్షికోత్సవం

**- నాట్య గురువు మానస**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని చెన్నకేశవ స్వామి దేవస్థానంలో మానస నృత్య కళా కేంద్రం వారి ఐదవ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని నాట్య గురువు మానస తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస కళ్యాణ నృత్య రూపకం ఒక గంట పాటు నిర్విరామంగా జరిగిందని తెలిపారు. మొత్తం 25 మంది చిన్నారులచే నృత్య ప్రదర్శన నిర్వహించామని తెలిపారు. తదుపరి ప్రముఖ నాట్య చారిని ముంగుర హరి నీ చేతులమీదుగా, అలాగే పెద్ది పోగు ఆనంద్, బాపనపల్లి వెంకట స్వామి చేతులు మీదుగా గురువు మానసను ఘనంగా సత్కరించడం జరిగిందని తెలిపారు. 25 మంది చిన్నారుల యొక్క నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది అని తెలిపారు. ఇంతటి గొప్ప అవకాశాన్ని పొందినందులకు మానస తన సంతోషంతో పాటు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి అవతారంలో సోమశేఖర్, అలివేలు మంగగా గురువు మానస, లక్ష్మీదేవి గా హరిణి, అన్నమయ్యగా కె. ఎస్. కృష్ణ నిర్వహించడం జరిగిందన్నారు. మొత్తం మీద ఈ నృత్య ప్రదర్శన పట్టణ ప్రజలు, భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

## బలిజ వివాహ

# పరిచయ వేదికకు విశేష స్పందన



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కే.ఎన్.బీ ఫంక్షన్ హాల్ నందు 35వ జివిఆర్ ఉచిత బలిజ వివాహ పరిచయ వేదిక విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమనకు మండలం నుండి అలాగే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున బలిజ కులస్తులు రావడం జరిగింది. జి.వి.ఆర్ మ్యాట్రిమోనీ నిర్వాహకులు జి.వి రమణ, గోరంట్ల తెలుగు దేశం పార్ట్ మండల కన్వీనర్ సోమశేఖర్, రవితేజ డాక్టర్, ప్రిన్సిపల్ సూర్య నారాయణ, రామయ్య డాక్టర్, వర్క్ ఇన్స్ట్రక్టర్ ప్రసాద్, లక్ష్మీనారాయణ, బాచనపల్లి కృష్ణమూర్తి, టీచర్స్ కృష్ణప్రసాదు, చంద్రశేఖర్, రమేశ్, ఎస్ వి నారాయణ, గుంటిపల్లి నాగేష్, శ్రావణ్ మరియు గోరంట్ల మండలం బలిజ కులస్తులు పాల్గొనడం జరిగినది.

# ఎల్లార్జీ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



**రాప్తాడు మేజర్ న్యూస్ :** పది ఫలితాల్లో మండలంలోని ప్రసన్నాయ పల్లి పంచాయతీలోని ఎల్లార్జి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని, మండలంలో 10 ఫలితాల్లో ఎల్లార్జి పాఠశాల మొదటి స్థానంలో నిలిచిందని పాఠశాల ప్రిన్సిపల్ బొంతు ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశా లలో పదిలో 86 మంది విద్యార్థులు పరీక్షల రాయగా వారిలో 85 మంది విద్యార్థులు పాసై 99 శాతం ఉత్తీర్ణత సాధించే మండలంలో మొదటి స్థానంలో నిలిచామన్నారు. పాఠశాలలో సుమియా భాను 591, అఖిల 584, నవిత 582, లాస్య 579, సృజన్ 570 మార్కులు సాధించి పాఠశాల టాపర్స్ గా నిలిచారన్నారు. అంతేకా కుండా 38 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఆదివారం పాఠశాల టాపర్స్ ను పాఠశాల ప్రిన్సిపాల్ బొంతు ప్రసాద్, పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# వేసవిలో నీటి ఎద్దడి రాకూడదు

**- మంత్రి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రజలకు ఈ వేసవిలో నీటి కష్టాలు రాకూడదని, ప్రతి కాలనీలో ప్రజలకీ నీరు పుష్కలంగా ఉండాలన్న ధృఢ సంకల్పంతో ముందుకెళ్తున్నారు మంత్రి సవితమ్మ, మేజర్ పంచాయితీలోని వినాయకనగర్, మణికంఠకాలని, మార్కెట్ రోడ్డులో మూడు బోర్లు వేయించారు. ఈ బోర్లను మంత్రి ఆదేశాలతో పట్టణానికి చెందిన తేదేపా నాయకులు దగ్గరుండి బోర్లు వేయించారు. ఈ కార్యక్రమంలో హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, కన్వీనర్ సిద్దలింగప్ప, పట్టణ అద్యక్షుడు వడ్డే సూరి, నియోజకవర్గం కార్యదర్శి సూర్యనారాయణ, మాజి ఎంపిటిసి కిష్టప్ప, రెండాకుల శీనప్ప, మద్దిలేటి, గాజుల శంకర, చిరంజీవీ, బంగారు షాపు షాషా, పిఎన్ మనోజ్ తదితరులు పాల్గోన్నారు.

# అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

**- టూ టౌన్ సిఐ రెడ్డప్ప**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని టూ టౌన్ పరిధిలో రౌడీ షీటర్లు గొడవలు అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు అని టూటౌన్ సిఐ రెడ్డప్ప తెలిపారు. ఈ సందర్భంగా టూటౌన్ పోలీస్ స్టేషన్ లో రౌడీషీటర్లకు సిఐ రెడ్డప్ప కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలన్నారు. ఎవరైనా గొడవలకు వెళ్లినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గొడవలు, అల్లర్లను ప్రోత్సహించినట్లు తెలిసినా కూడా మీపై చర్యలు తప్పవని తెలిపారు. గొడవలకు దూరంగా ఉండాలని, కుటుంబంతో సంతోషమైన జీవితాన్ని గడపాలని తెలిపారు. అసాంఘిక కార్య కలాపాల జోలికి వెళ్ళరాదని, చట్టపరంగా జీవించాలని వారు తెలిపారు. రౌడీ షీటర్ల పై తాము ప్రత్యేక నిఘా కూడా ఉంచినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల ప్రజలందరూ శ్రద్ధ కనపరచాలి

**- డాక్టర్ కె పూర్ణచంద్ర.**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆరోగ్యం పట్ల ప్రజలందరూ చక్కటి శ్రద్ధను కనపరచాలని పల్మలాలజిస్ట్ డాక్టర్ కె. పూర్ణచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పుట్టపర్తి రోడ్, సాయిబాబా గుడి వద్ద గల స్పందన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఊపిరితిత్తుల జాతి జబ్బుల ఉచిత వైద్య శిబిరమును హాస్పిటల్ అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో 88 మందికి ఉచితంగా వైద్య చికిత్సలతో పాటు మందులు కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. శిబిరమును నిర్వహించడం పట్ల కూడా ప్రజలు కృతజ్ఞతలు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ బాబా ఫక్రుద్దీన్, దిల్దార్, నర్సులు పాల్గొన్నారు.

# కంటి చూపును ప్రసాదించడమే లక్ష్యం

**- లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వేణుగోపాల చార్యులు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో గల పేద ప్రజలకు మంచి కంటి చూపును ప్రసాదించడమే లయన్స్ క్లబ్ లక్ష్యము అని అధ్యక్షులు వేణుగోపాలాచార్యులు, కార్యదర్శి ఆకులేటి రమేష్ బాబు, కోశాధికారి ఉలవల నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణములో లయన్స్ క్లబ్ వారు ఉచిత కంటి చికిత్స శిబిరమును నిర్వహించారు. ఈ శిబిరంలో 93 మంది కంటి రోగులు, వైద్య చికిత్సలను అందుకోగా అందులో 72 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కంటి టెక్నాలజీ డాక్టర్ నాగేంద్ర మెటికల కుళ్లాయప్ప, రాజగోపాల్, సాగా సురేష్, గోశే రాధాకృష్ణ, గవ్వల రాధాకృష్ణ, చందా నాగరాజు, పార్థసారథి, పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**చెన్నై కొత్తపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని మేడాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదివిన 1992- 93 నుండి2002 -2003 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థిని ,విద్యార్థులు ఉపాధ్యాయులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ బ్యాచ్ చెందిన విద్యార్థులు వారికి విద్యను బోధించిన అప్పటి గురువులను ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా గురువులకు శాలువాలు,పూలదండ వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు నాటే గురువులతో కరచాలన చేసుకుంటూ పరిచయం చేసుకున్నారు సమావేశ అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసి విందు ఆరగించారు అనంతరం వారు మేళతాళాలతో గురువులను పాఠశాల వద్ద నుండి గ్రామ చివరి వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి వారి గ్రామాలకు సాగనంపారు.

# కుంటిమద్ది పాఠశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలోని కుంటిమద్ది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదివిన 2006-07 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థిని ,విద్యార్థులు ఉపాధ్యాయులు ఆదివారం సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆ బ్యాచ్ కు చెందిన విద్యార్థులు వారికి విద్యను బోధించిన అప్పటి గురువులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా గురువులకు శాలువా పూలదండ వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు నాటి గురువులతో కరచాలన%శీ% చేసుకుంటూ పరిచయం చేసుకున్నార్ను. తాము చదివిన పాఠశాలకు ఏదో ఒక రూపకంగా ఉపయోగపడాలన్న ఉద్దేశంతో వారు పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. సమావేశ అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసి విందు ఆరగించారు. తదుపరి సాయంత్రం వరకు విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సరదాగా కాలక్షేపం చేశారు. అనంతరం వారు మేళతాళాలతో గురువులను పాఠశాల వద్ద నుండి గ్రామం చివరి వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి వారి గ్రామాలకు సాగనంపారు.

# గడ్డివామి దగ్ధం..

**- రెండు లక్షల ఆస్తి నష్టం**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని పంది పత్తి గ్రామానికి చెందిన రైతు గడ్డివామి దద్దమైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే రైతు చెనిగి పంట, వరి పంటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో మూగ జీవాల కడుపు కొట్టారు పందిపర్తికి చెందిన వార్డు మెంబరు, వైసిపి నేత అశ్వర్థనారాయణ కు చెందిన వరి, చెనిగి పంటకు చెందిన గడ్డివాముకు గుర్తు తెలీయని దుండగులు నిప్పు పెట్టడంతో వార్డు మెంబరు, రైతు అశ్వర్థనారాయణ దాదాపు 2లక్షల పైనే నష్ట పోయాడు. సంబందిత అధికారులు తనకి న్యాయం చేయాలని తమను ఆదుకోవాలని అశ్వర్థనారాయణ కోరుకుంటున్నా రు.

# ఊపిరితిత్తుల రోగికి ఆక్సిజన్ మిషన్ అందజేత




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కూరగాయల సంత వీధిలో నివాసముంటున్న బాబా జాన్ భార్య షకీలా ఊపిరి తిత్తుల వ్యాధితో బాధపడుతున్నారని, ప్రతి రోజు 3 గం.లు మిషన్ ద్వారా ఆక్సీజన్ తీసుకొనుటకు హాస్పిటల్ లో చూపించలేని స్థితిలో ఉన్నారని జమియత్ ఉలమా సభ్యులకు తెలియజేశారు. వెంటనే స్పందించిన జమియత్ ఉలమా యొక్క ఒక్క మాటకి అందరూ సహకరించి రోగికి రూ.30,000లు విలువ గల ఆక్సీజన్ మిషన్ తో పాటు ఖర్చులకు రూ.2500లు నగదు సహాయం అందజేశారు. ఈ ఆక్సీజన్ మిషన్ సమకూర్చడానికి సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా జమియత్ ఉలమా గోరంట్ల తరపున కృతజ్ఞతలు తెలియ జేశారు.

**ఆడబిడ్డ నీఖాకు ఆర్థిక చేయూత :** పట్టణంలో ఆటో డ్రైవర్ అసధుల్లా కుమార్తె నీఖా కోసం జామియారు ఊలమా తరుపున రూ.5000లు ఆర్థిక సహాయం అందజేశారు. మరికొందరు దాతలు ముందుకు వచ్చి సహాయం అందచేయాలనీ జామియార్ ఊలామా వారు కోరారు. ఈ కార్యక్రమంలో జమియత్ ఉలమా గోరంట్ల మండలం అధ్యక్షులు మౌలానా షఫీవుల్లా, ఉపాధ్యక్షులు మౌలానా అబ్దుల్లా, జామియా మౌలానా అబుఫైజ్, క్యాషియర్ మునాఫ్, ముఖ్తీయార్ ఆటో ముస్తూలు పాల్గొన్నారు.

## శింగనమలలో వరి కొనుగోలు కేంద్ర ఏర్పాటు చేయండి..



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని శ్రీరంగరాయల చెరువు ఆయకట్టు కింద ఆయకట్టు రైతులు వేలాది ఎకరాలలో వరి పంటను సాగు చేశారని సీపీఎం రైతు సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్ ,మండల కార్యదర్శి కొండారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరిపంట కోత సమయం ఆసన్నమైందని ప్రభుత్వం వెంటనే వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతన్నలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.గతంలో ఎన్నో మార్లు ప్రభుత్వానికి వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన ఇప్పటివరకు కూడా పంట చేతికొచ్చే సమయంలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని వారు మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరియు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ స్పందించి వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.వరి పంటకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983- 84 ఏడాదిలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఉత్సాహంగా జరిగింది.అనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు తమ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఒకరినొకరు పలకరించుకుంటూ, మీరు ఏం చేస్తున్నారు. మీ పిల్లలకు ఏమి చేస్తున్నారు.పిల్లలకు ఉద్యోగాలు వచ్చా యా..అంటూ ఒకరినొకరు పలకరించుకొని ఉత్సాహంగా గడిపారు. 40 ఏళ్ల క్రితం తాము ఇక్కడ చదివు కొని, అందరం ఇలా ఒకే వేదికపై కలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమ చదువులు పది తోనే ముగిసాయని కాని తమ పిల్లలు మాత్రం బీటెక్, ఎంబిబిఎస్, సాఫ్ట్వేర్ ఉన్నత చదువులతో మంచి స్థాయికి చేరారని ఇది ఎంతో ఆనందంగా ఉందని మరికొందరు వేదికపై మాట్లాడారు. ఆప్పటి ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, జమాల్ బాషా, బాబా ఫక్రుద్దీన్ లను శాలువలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశా లలో ప్రత్యేక విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో పూర్వపు విద్యార్థులు, మహేశ్వర్ రెడ్డి, నరసిం హులు,సూర్యనారాయణ నాయుడు, ఎర్రదొడ్డప్ప, సురేషు, గంగిరెడ్డి, రాజు, మహిళలు, పూర్వ విద్యార్థులు ఉన్నారు. ముఖ్యఅతిథిగా ఎస్సై మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.. సిపిఎం



కదిరి, మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, తక్షణమే టిడ్కో నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం అధ్వర్యంలో మే నెల 5వ తేదీ చేపట్టిన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మహా ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈ.ఎస్. వెంకటేశ్ పిలుపు నిచ్చారు. ఆదివారం పట్టణ కమిటీ సమా వేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పేదల సమస్యలను పరిష్కరించాలని వివిధ రూపాల్లో ఆందోళన చేశామన్నారు. గత నెలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించ నప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. ఈ నెల 24 నుంచి 26 వరకు జిల్లా వ్యాప్తంగా నిరహార దీక్షలు చేశామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పట్టణంలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని, ఆగిపోయిన టిడ్కో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని మే నెల 5వ తేదీ చేపట్టిన మహాధర్నా కార్యక్ర మంలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు జడ్పీ శ్రీనివాసులు, జి.ఎల్. నరసింహులు, పట్టణ నాయకులు జగన్, సాంబ, రామ్మోహన్, బాబ్జాన్, శాంతిభాయి, శివ పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలలో అండర్ 23 జట్టు విజయం



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నందు ఆదివారం జరిగిన క్రికెట్ పోటీలో మొదట బ్యాటింగ్ చేసిన కోచింగ్ క్యాంపు అండర్ 23 జట్టు నిర్ణీత 30 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 124 పరుగులు చేశారు. ప్రశాంత్ 46 తాకిబ్ 34 రాణించారు. నిశ్చాయ్, సంతోష్ చెరో వికెట్ తీశారు. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన అండర్ 19 జట్టు 7 వికెట్లు కోల్పోయి 120 పరుగులు చేశారు. నవదీప్ 35 తరుణ్ 25 పరుగులు చేశారు.. తాకిబ్ బౌలింగ్ లోరాణించి 3 వికెట్లు, వినయ్, గోవర్ధన్, వెంకట సాయి చెరో వికెట్ తీశారు. అలాగే అండర్ 12 జట్టుకు కూడా మ్యాచ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో క్రికెట్ కోచ్ నజీర్ సీనియర్ క్రీడాకారులు, కదిరి మండల క్రికెట్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు ప్రయాణం పథకం ఊసే లేదు

### – మడకశిరలో రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పర్యటనపై ఘాటు వ్యాఖ్యలు
### – వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి



మడకశిర మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు 11 నెలలు అయినప్పటికీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను నాయకులు మర్చిపోయారని, శనివారం రాష్ట్ర రవాణా, క్రీడా విభాగం మంత్రి రాంప్రసాద్ రెడ్డి పర్యటనలో ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ లో భాగమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం పై మడకశిర పర్యటనలో ప్రస్తావించకపోవడం తో ఆయన పర్యటన కేవలం పాత చింతకాయ పచ్చడి ల పాత విషయాలకు వైఎస్ఆర్సిపి నేతలను విమర్శిం చడానికి వినియోగించుకోవడం బాధాకరమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల లో ఓట్ల కోసం సూపర్ సి క్స్ పథకాలతో పాటు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వాగ్దానాలన్నీ గాలికి వదిలేశరన్నారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం మరిచి ప్రజల దృష్టిని మళ్లించడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విమర్శించడమే కార్యక్రమం గా పెట్టుకొని మంత్రులు రాష్ట్రంలో పర్యటిస్తున్నారన్నారు.. మంత్రి మదనపల్లి ఆర్టీవో కార్యాలయంలో అగ్ని ప్రమాదాన్ని సినిమా తీయవచ్చుననడం బాధాకరమన్నారు. మదనపల్లి కి సమీపంలో బెంగళూరు మరియు రేణిగుంటలో విమానాశ్రయాలు ఉండగా మదనపల్లిలో ఏదో జరిగిందని దానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి అంట గట్టడానికి అధికారు లకు హెలికాప్టర్ల ద్వారా విజయవాడ నుండి పంపి హడావుడి చేసి సూపర్ సిక్స్ పథకాల అమలు విషయంలో ప్రజల దృష్టిని మళ్లించడా నికి వారు ప్రయత్నిస్తున్నారు .నేటికీ నెలలు గడుస్తున్నప్పటికీ అధికారుల విచారణలో మాత్రం కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేదన్న సామెత గుర్తుకు వస్తోందన్నారు. ఇప్పటికే భూకబ్జాలు అసైన్డ్ భూముల ఆక్రమణ అని హడావుడి చేసి విచారణకు ఆదేశిస్తే వీరు దుష్ప్రచారం చేసిన ప్రాంతాల్లో కాక ఇతర ప్రాంతాల్లోని అత్యధిక రిజిస్ట్రేషన్లు జరిగిన విషయం ప్రజలకు తెలిసిందని, ఈ వాస్తవాలను దాచిపెట్టి తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలు నమ్మరన్నారు.. పుంగనూరు ప్రాంతంలో అడవి భూముల అక్రమ విషయం గతంలోనే చంద్రబాబు నాయుడు, కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో ఆ భూములను విచారణ చేసిన విషయాలను అక్కడి ప్రజలందరికీ తెలుసునని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఈ విషయాన్ని గమనించాలన్నారు. మంత్రులు ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించి వాటి విషయమై ప్రజలు ఎక్కడ ప్రశ్నిస్తారో అని భయంతో వైయస్సార్సీపి నాయకులపై విమర్శలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. ఈ విషయాలు ద్వారా ప్రజలు వారికి ఇచ్చిన హామీలను మర్చిపోతారని అనుకోవడం వారి భ్రమ అవుతుందన్నారు.. సూపర్ సి క్స్ పథకాల తో పాటు ఇచ్చిన హామీలన్నింటి ని వెంటనే అమలు చేయాలని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి కూటమి ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఉగ్రవాదాన్ని నిర్మూలించాలి..

### – ఆవాజ్ కమిటీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పహల్గావ్ లో వివిధ ప్రాంతాల నుండి విహారయాత్ర కు వచ్చిన అమాయక పర్యాటకులపై పాష వికంగా తుపాకులతో కాల్పులు జరిపి పలువురు అమా యకుల ప్రాణాలు బలిగొన్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, దేశ భద్రత, శాంతి భద్రతలకు దేశ ప్రజలందరూ ఐక్యంగా నిలవాల్సిన సమయం వచ్చిందని మండల ఆవాజ్ కమిటీ సభ్యులు ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఏ మతమైనా ఇతరు లను సోదర భావంతో చూడాలని తెలుపుతుందన్నారు. అమాయకుల ప్రాణాలు బలిగొన్న అక్రమ ప్రభావం చాటుకోవాలని ఏ ఏం మతం పేర్కొన్నదన్నారు. అమాయకుల ప్రాణాలు బలిగొనడం ఏ మతము , అంగీకరించదన్నారు. మత చాందాసావాదంతో అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదులను ఎక్కడ దాగున్నా గుర్తించి కఠినంగా శిక్షించాల న్నారు. ఉగ్రవాద నిర్మూలనకు దేశ ప్రజలందరూ ఐక్యంగా నిలవాలన్నారు. బాధిత కుటుంబాలకు కేంద్రం అన్ని విధాల అండగా నిలవాలని, కుటుంబ పెద్దలను కోల్పోయిన బాధ్యత అందరికీ ప్రజలు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించి వారిని ప్రోత్సహించే వారికి తగు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆవాజ్ కమిటీ ప్రధాన కార్యదర్శి బాబ్జాన్, చికెన్ రఫీ, రహీం, ముస్తఫా, బాబా ఫక్రుద్దీన్, అల్లా బకాష్, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందెం స్థావరాలపై దాడి

### – 5 కోళ్లు, రూ. 6,100 నగదు స్వాధీనం

తలుపుల, మేజర్ న్యూస్: మండల పరిధిలోని లక్క సముద్రం శివారు ప్రాంతం నందు కోడి పందెం రాయుళ్లు కోడి పందెం ఆడుతున్నట్లు సమాచారం రావడం తో హుటాహుటిన స్థానిక ఎస్సై నరసింహుడు సిబ్బంది కలిసి కోడి పందెం స్థావరంపై దాడి చేశారు. 5 కోడిపుంజులు, 7 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద 6,100 నగదు స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు. మరో ఇద్దరు తప్పించుకొని పరారైనట్లు ఎస్సై తెలిపారు. దాడులలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొవ్వొత్తులతో ర్యాలీ



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : జమ్మూ కాశ్మీర్ లోని పహల్గా మ్ సమీపంలో టూరిస్టు లపై జరిగిన ఉగ్రదాడి హేయమైన చర్య అని మండల ప్రజలు,నాయకులు పేర్కొన్నారు. ఉగ్రదాడిని ఖండిస్తూ హిందూ,ముస్లిం,క్రిస్టియన్ సోదరుల ఆ ధ్వర్యంలో కొవ్వొత్తుల తో శాంతి ర్యాలీ నిర్వహించి,బస్టాండ్ సర్కిల్ లో మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులర్పించారు.భారతదేశం గౌరవ ప్రతిష్టతను, దేశం యొక్క ఔన్నత్యాన్ని, ఐక్యతను ప్రపంచానికి చాటిచెబుతూ ఉగ్రమూకలకు, ఉగ్ర వాదాన్ని పెంచి పోషిస్తున్న దేశాలకు చెంపపెట్టుగా ఉంటూ, వీరమరణం పొందిన వారి కుటుం బాలకు అండగా నిలుద్దామని, భారతీయులంతా ఒకటే అని,ఉగ్రదా డిలో పాల్గొన్న టెర్రరిస్టులను ఉరి తీయాలని నినాదాలు చేశారు. కార్యక్రమం లోకెపి అంజనప్ప, నాయుడు, సమీవుల్లా, రామమోహన్, ఇంతియాజ్, నాగార్జున, గంగులప్ప, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

## పోలీసుల గ్రామ సభతో తొలగిన రస్తా వివాదం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సిరిగారిపల్లెలో గత 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న రాస్తా వివాదం, భూ సమస్యలను ప్రజల సహకారంతో పరిష్కరించినట్లు రూరల్ శ్యామారావు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామా లలో చేపట్టిన తనిఖీలు సోదాలలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని శిర గారి పల్లెలో ప్రత్యేక కార్య క్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో శాంతి భద్రతలు పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి చేపట్టాల్సిన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పిం చడం జరిగిందన్నారు. అలాగే గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తేవాలని గ్రామసభలో తెలపడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రాకపోకలకు 20 సంవత్సరాలుగా ఇబ్బందిగా మారిన రస్తా వివాదాన్ని తమ దృష్టికి తేగా ఇరువర్గాల వారితో చర్చించి రస్తా సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. అలాగే ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకున్నారని, ఫిర్యాదు చేయగా వాటిని పరిశీలించి చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పట్నం ఎస్సై రాజశేఖర్, సిబ్బంది గ్రామస్తులు రవీంద్ర, భూషణ, వెంకట సుబ్బయ్య, రాజు, ఎన్ రవీంద్ర, రాజ శేఖర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

## – నల్లమాడలో న్యాయ సేవా సదస్సు – ముఖ్యఅతిథిగా హైకోర్టు న్యాయవాది పి..నరసింహులు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** సమాజంలో చాలా మందికి చట్టాల హక్కులు తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని హైకోర్టు న్యాయవాది నరసింహులు తెలియజేశారు. నల్లమాడ ఆర్డిటి కార్యాలయంలో ఆదివారం న్యాయ సేవా సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ న్యాయ సేవా సదస్సుకు సీనియర్ జర్నలిస్టు చందన బాబు అధ్యక్షత వహించగా.. ముఖ్య అతిథిగా అతిథిగా హైకోర్టు న్యాయవాది పి నరసింహులు హాజ రయ్యారు. న్యాయవాది మాట్లాడుతూ కార్యక్రమంలో హైకోర్టు లాయర్ పి నరసింహులు మాట్లాడుతూనేటి సమాజంలో మహిళ లపై జరుగుతున్న దాడులు చట్టాల పైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళల పలు సమ స్యలకు పరిష్కారం ఈ అవగాహన కార్యక్ర మంలో పరిష్కారానికి మార్గాలు చూపారు. నేటి యువత సెల్ ఫోన్లో తో చెడిపోతున్నారని వాటిపై తల్లిదండ్రులు పిల్లలకు సలహాలు సూచనలు ఇవ్వాలని సూచిం చారు. సమాజంలో జరుగుతున్న అనేక అసమానతలు అక్రమాలు, అన్యాయాలు పట్ల ప్రజలకు అన్ని విధాలుగా ఎప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. సమాజంలో జరుగుతున్న మూఢ నమ్మకాలు నిరక్ష రాస్యత, ఐక్యమత్యం లేకపోవడం, పేదవాడికి న్యాయం జరగడం లేదని, కేవలం డబ్బున్న వారికి మాత్రమే న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్కరు చదువుకున్నప్పుడే..చట్టాలపై అవగాహన కలుగుతుందన్నారు. సాంఘిక దురాచా రాలు ఉండవని అందరూ సమానమని భావన ఉండాలని, ఐక్యమత్యంగా ఉండి సమస్యలపై పోరాటం చేయాలని, చట్టాలపై అవగాహన ఉన్న వారి సలహాలు సూచనలు తెలుసుకోవాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు నాకెందుకులే అన్న భావన తొలగించు కోవాలన్నారు.ప్రతి ఒక్కరు తమ పిల్లలను బాగా చదివించి వారికి సమాజం గురించి వివరించాలని ఏది మంచి ఏది చెడు అనే వాటి పై అవగాహన కలిగేలా సున్నితంగా వివరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో మల్లెల గంగాధర్, డాక్టర్ బుట్టి నాగభూషనాయుడు, మగ్గం చంద్రనా యుడు తిప్పన్న, అంజినప్ప వెంకటయ్య, ఎమ్మెస్ లీడర్ వనజ, లక్ష్మీ దేవి, లక్ష్మీ నరసమ్మ , పి. వెంకట రమణ, శ్రీనివాసులు, ఆంజ నేయులు, కాయ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడి పిరికిపందల చర్య

## – దేశ ఐక్యతను చాటి చెబుదాం – నగరంలో శాంతియుత ర్యాలీ – హాజరైన రాజకీయ ప్రజాసంఘాల నాయకులు




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పహల్గాం దుర్ఘటన చాలా బాధాకరమని ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ అనంతపురం నగరంలోని రెండవ రోడ్డు బహుద్దీన్ మసీదు ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీని ఆదివారం సాయంత్రం నిర్వహించారు. దేశ ఐక్యతను చాటి చెబుదామని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కుల మతాలకు అతీతంగా నగరంలో క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు. పహల్గాం ఘటన యావత్ ప్రపంచాన్ని కదిలించిందన్నారు. ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరమని ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు తాము అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు.. వారికి నివాళులు అర్పిస్తూ నగరంలో శాంతియుత ర్యాలీని రెండవ రోడ్డులోని బహవుద్దీన్ మసీదు నుంచి నీలిమ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఇది పూర్తిగా పిరికిపందల చర్యాని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ ముతవల్లి ఫరిదుద్దీన్, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంభూపాల్, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, దాదా గాంధీ, ఫయాజ్ భాష, టిడిపి నాయకులు తాజ్, ఐఎంఎం భాష, జాకీర్, సైఫుల్ల బేగ్, కార్పొరేటర్ చంద్రమోహన్ రెడ్డి, సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, రాజీవ్ కాలనీ ఉపసర్పంచ్ మసూద్, ప్రకాష్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా నూతన సచివాలయ భవనాలు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** గత వైకాపాలనలో సుమారు కోటి రూపాయల వ్యయంతో మండల కేంద్రంలో నిర్మించిన నాలుగు నూతన సచివాలయ భవనాలను వినియో గించకపోవడంతో నిరుపయోగంగామారి అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారాయి. గత వైకాపా ప్రభుత్వం ప్రజలకు నేరుగా సకాలంలో ప్రభుత్వ సేవలు అందించాలన్న ఆలోచనతో గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థను రూపొందించడం జరిగింది. వివిధ ప్రభుత్వ శాఖల ప్రజలకు అందించే సేవలు ఒకే చోటు నుండి అందించడానికి, పెద్ద ఎత్తున గ్రామ సచివాలయాల నిర్మాణాలను చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా మండల కేంద్రంలో గల నాలుగు సచివాలయాలకు ఒక్కొక్కటి సుమారు 44 లక్షల రూపాయల వ్యయంతో ఆధునిక వసతులతో భవనాలను నిర్మించడం జరిగింది. మండల కేంద్రంలో సచివాలయం ఒకటి కి కేటాయించిన భవనం అసంపూర్తిగా నిలచిపోగా, రెండు, మూడు, నాలుగు సచివాలయాలకు కేటాయించిన భవనాలు పూర్తి అయి ప్రారంభానికి నోచక నిరుపయోగంగా పడి ఉన్నాయి, లక్షలాది రూపాయల ప్రజల సొమ్ముతో నిర్మించిన భవనాలను కూటమి ప్రభుత్వం వినియోగానికి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం అరకొర సౌకర్యాలతో సిబ్బంది సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్నారు. స్థానిక సచివా లయాలను నూతన భవనాల్లోకి తరలించిన ప్రజలకు సిబ్బందికి సౌకర్యంగా ఉండే అవకాశం ఉంది. లేనిచో పాలనా పాలనా నోచక ప్రారంభానికి ముందే అవి



శిథిలమై, అసాంఘిక కార్యకలాపాలకు నిలువుగా మారే అవకాశం ఎంతైనా ఉంది. నూతన ప్రభుత్వం సచివా లయ భవనాలను తక్షణమే వినియోగంలో తేవాల్సిన అవసరం ఉంది.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



## ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ

# కొవ్వొత్తుల ర్యాలీ

లేపాక్షి, మేజర్ న్యూస్:లేపాక్షి మండల కేంద్రంలో భారీగా తరలివచ్చిన లేపాక్షి ప్రజలంతా ఏకమై ఆదివారం సాయంత్రం నంది విగ్రహం నుండి బస్టాండ్, అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జై భారత్.. జై జై భారత్, జై శివాజీ.. వందేమాతరం అంటూ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేస్తూ భారీ జన సందోహం తో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహల్గాలో ఉగ్రవాద పిరికిపంద చర్య అని అన్నారు. ముందుగా పహల్గం లో ఉగ్రవాదుల చేతిలో కిరాతకంగా హత్య గావించబడ్డ వారికి మౌనం పాటిస్తూ నివాళులర్పించారు. జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవ దులు హిందువునే లక్ష్యంగా చేసుకొని అత్యాధునిక ఆయుధాల తో వేటాడి వెంటాడి కాల్చడం చాలా దుర్మార్గమన్నారు. భార్య పిల్లల ముందే తమ కుటుం బీకులను చంపడంతో తీవ్ర భయంతో పరుగులు తీసిన వారిని చూస్తుంటే చాలా సాధిస్తుందన్నారు. గతంలో కూడా ఉగ్రవాద ముష్కరుల బహిరంగ ప్రదేశాల్లో బాంబులు పేల్చి అనేక మందిని పొట్టన పెట్టుకోవడం జరిగిందని ఈ ఉన్మాదుల ఆటలు కట్టిం చకపోతే మరిన్ని ప్రాణాలు గాల్లో కలిసి పోతాయన్నారు. విచారణ చేపట్టి సహకరించిన వారిని వదిలిపెట్ట రాదన్నారు. కార్యక్రమంలో జనసే న పార్టీ నాయకులు, శివాజీ యువ సైన్యం, భారతీయ జనతా పార్టీ నాయకులు, హిందూ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో రెచ్చిపోయిన ముస్లిం యువకుడికి రిమాండు

పరిగి మేజర్ న్యూస్: జమ్మూ కశ్మీర్‌లోని పెహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది భారతీయులు చనిపోయారు. దీనిపైన ఒక మహిళ పాకిస్తాన్ కు వ్యతిరేకంగా వీడియో పోస్ట్ చేసిన యువతికి పరిగీకి చెందిన ఆఫ్రిద్ అసభ్య పదజాలంతో సోషల్ మీడియాలో రెచ్చిపోయాడు. ఈ వీడియో వైరల్ కావడంతో స్థానికంగా ఉన్న హిందువులు పరిగి పోలీస్ స్టేషన్లో శనివారం రాత్రి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఆఫ్రిద్ మీద కేసు నమోదు చేసి ఆదివారం రిమాండ్కు తరలించడం జరిగిందని. రెచ్చగొట్టిన మరో ఇద్దరి పైన కూడా కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

# గుర్తుకొస్తున్నాయి

**25 ఏళ్ల తర్వాత ఒక చోటికి**

**పూర్వ విద్యార్థులు భావోద్వేలకు విషయాలు**

**తాడిమర్రి ,మేజర్ న్యూస్** 1995 2000 సంవత్సరం ఆరవ తరగతి నుండి10వ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థుల ఆ గురువారం జరిగింది యోగ క్షేమాలని అడిగి తెలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు లను ఘనంగా సన్మానించారు ఆ గురువులను గ్రామం మొదల నుంచి ప్రత్యేక మేల తాళాలతో బాణాసంచా పేలుస్తూ టపాసులు కాలుస్తూ పూలు బంతిపూలు పాదాల వద్దకు చల్లుకుంటూ ఘనంగా ఊరేగింపు ద్వారా వారు చదివిన స్కూల్. వరకు స్వాగతం పలికారు. అనంతరం గురువుగారి పాదాలకు పాదపూజ నిర్వహించి వారిని ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నా రు. పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల అనంతరం ఆదివారం కలుసుకొని ఆత్మీయత పంచుకున్నారు మనం పాతిక సంవత్సరాల తర్వాత ఎలా ఉంటాము ముసలితనం వస్తే మన ముఖం ఎలా ఉంటుంది చిన్నప్పుడు నాతో గోళీలు ఆడుకున్న ప్రణీత్ సహిన శత ఇప్పుడు ఎలా ఉండి ఉంటారు అప్పట్లో నేను రోజు ఆటపట్టించిన బొట్టు గణపతి రోజు ఇంకా అలాగే ఉందా ఇలా ప్రతిరోజు ప్రతి ఒక్కరు ఆలోచిస్తుటారు ఎందుకంటే ఇవన్నీ బాల్య జ్ఞాపకాలు ఇప్పుడు కొన్ని ఏఐ యాప్ లు వచ్చాయి వాటిలో మనం ఫోటో అప్లోడ్ చేస్తే భవిష్యత్తులో ఎలా ఉంటామో చెప్పే ఇలాంటి యాప్లు ఎన్ని వచ్చినా అప్పటి స్నేహితులు అందరిని కలసి వారితో ముచ్చటిస్తూ అలనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటే అనుభూతి వర్ణనాతీతం అందుకే ఇప్పుడు యూనియన్ పేరుతో బాల్య మిత్రులు ఒకే చోట చదువుకున్న వ్యక్తులు కలిసి గెట్ టుగెదర్ వాళ్ళు ఏర్పాటు చేసుకుంటున్నా రు. పార్టీ మధుర స్మృతులు గుర్తుచే సుకుంటుంది తమ భవిష్యత్తును తీర్చి దిద్దిన గురువులను సత్కరించారు సత్యసాయి జిల్లా తాడిమర్రి మండలంలో నిర్వహించారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995 2000 సంవత్సరంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివిన విద్యార్థులు నెంబర్ వేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు విద్యార్థులు ఉపాధ్యాయులు 25 సంవత్సరాల వెనక్కి వెళ్ళిపోయా రు పాత స్నేహితులు అందరూ ఒక్కసారిగా కలవడంతో తమ ఆనందాలకు అవధులు లేకుండా కడతారు తమకు విద్యాబుద్ధుడు నేర్పించిన గురువులు, విజయ్ కుమార్ శ్రీనివాసులు శ్రీధర్ బాబు ఓబులేసు చంద్రమౌళీశ్వర గుప్తా దేవకీదేవి తదితర ఉపాధ్యాయులకు ఆత్మీయ సత్కారం చేశారు చదువుకున్న పాఠశాలకు ఏదైనా చేయాలని తలంపుతో వారు ఒక ఉన్నతమైన వస్తువుని తమ చదివిన స్కూలుకి బహుకరించాలని ఆలోచన చేస్తున్నట్టు వారు తెలిపారు అంతే కాకుండా పేద అనారోగ్య తోటి స్నేహితులకు వారు తమ వంతు సాయం అందజేశారు వారికి పసందైన మంచి రుచికరమైన అనంతపురం వారి రుచులతో అందరికీ భోజనాలు ముగించుకొని ఇకనుంచి ప్రతి సంవత్సరం పాఠశాల అభివృద్ధికి తమ బ్యాచ్ కు చెందిన విద్యార్థులంతా సహకరించాలని నిర్ణయించుకున్నారు ఉదయం నుండి సాయంకాలం వరకు ఉల్లాసంగా గడిపిన పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ బరువెక్కిన హృదయాలతో తమ గుమ్మస్థానాలకు బయలుదేరారు




# పలు కాలనీల్లో పర్యటించిన ఎన్డీఏ కూటమి నాయకులు

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నగర పంచాయతీ 10వ వార్డు అయిన వెంకటాపురం తండా, పరమేశ్వరపురం కాలనీలలో పెనుకొండ ఎమ్మెల్యే, బీసీ సంక్షేమ, ఈడబ్ల్యూఎస్, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ సూచనల మేరకు శుభోదయం ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంను టిడిపి నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు పర్యటించడం జరిగింది. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వము నుంచి వస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించడం జరిగింది. అయితే గత వైసిపి ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేసాయని, గత కౌన్సిలర్ ఎన్నికల్లో పెనుకొండ పట్టణంలో వైసిపికి మున్సిపాలిటీ కౌన్సిలర్లను 18 మందిని గెలిపిస్తే పెనుకొండ పట్టణానికి ఒరిగిందేమీ లేదని, ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని కాలనీ వాసులు పేర్కొన్నారు. టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక పెనుకొండ నియోజకవర్గంలో 100 కోట్ల నిధులతో మంత్రి సవితమ్మ గారు నూతన రోడ్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, నూతన బోర్ వెల్స్, త్రాగునీటి పైప్ లైన్లు మంజూరు వంటి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని,
మొదట వెంకటాపురం తండా కాలనీకి చెందిన టిడిపి నాయకులు బాబు నాయక్ ఆరోగ్యం బాగలేక పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండగా టిడిపి/ఎన్డీఏ కూటమి నాయకులు పరామర్శించారు.
వెంకటాపురం తండా కాలనీలో ప్రధాన సమస్యలు : ఈ కాలనీలో డ్రైనేజ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. వీధి దీపాలు వెలగని చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు.
పరమేశ్వరపురం కాలనీకు మెయిన్ రోడ్డు నందు ఇరువైపులా బస్సు స్టాప్ షెడ్ ఏర్పాటు చేసి బస్సు లాగే విధంగా చేయించాలి. పూజారి నారాయణస్వామి ఇంటి వద్ద ఉన్న పోలకు లైన్ లాగి ఒక అదనపు స్తంభము అదనపు లైను ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, నాయకులు పాలడుగు చంద్ర, సాయి ప్రసాద్, త్రివేంద్ర, వెంకటాపురం తండా నాయకులు బాబు నాయక్, శ్రీనివాస నాయక్, పరమేశ్వరపురం కాలనీ నాయకులు తలారి చంద్ర మరియు ఎన్డీఏ కూటమి నాయకులు బిజెపి రామకృష్ణ, రామాంజనేయులు, సుబ్రహ్మణ్యం, షౌకత్, చంద్రకాంతమ్మ, నారాయణ నాయక్, డ్వాక్రా రామాంజనేయులు, బోయ రాము, బోయ నంజుండ, కురబ నంజుండ, స్టుడియో సూరి, బండా నూర్, షమూన్, కటికర ఖన్నా, అంజే నాయక్, చంద్రాయుడు, ఈ రాము, నారాయణ, బోయ సోము, రాజేంద్ర ప్రసాద్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్డిటి సేవలు యధావిధిగా కొనసాగించాలి

**పేదలకు న్యాయం జరగాలి**

**ధర్మవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ముసుగు మధు**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆర్డిటి సేవలు యధా విధంగా కొనసాగించాలని పేదలకు న్యాయం జరగాలని ధర్మవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ముసుగు మధు, పట్టణ కార్యదర్శి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డిటి ఎఫ్సీఆర్ఎ రెన్యూవల్ పునరుద్దించేందుకు చర్యలు చేపట్టాలి అని తెలిపారు. కరువు పీడిత ప్రాంతాల్లో ఆర్డిటి కల్పతరువు అని, 1969లో విన్సెంట్ ఫెర్రర్, అన్నే ఫెర్రర్ దంపతులచే రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్(ఆర్డిటి) అనంతపురం జిల్లాలో స్థాపించబడిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదరికం,బాధలు, అన్యాయాలను నిర్మూలించడానికి సమాన అవకాశాలు, సంపదను అందరికి అందించడానికి సంస్థను ప్రారంభించిందన్నారు. ఫెర్రర్ మరణానంతరం ఆయన కుమారుడు మంచో ఫెర్రర్ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందారన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో రాయలసీమ ప్రాంతంలో రాజకీయాల కతీతంగా పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు సమాయత్తమవుతున్నారని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి, ఆర్డిటి సంస్థకు వివిధ దేశాల నుండి అందే ఆర్థిక సహాయానికి సంబంధించిన ఎఫ్సీఆర్ఎ రెన్యూవల్ పునరుద్ధరించే విధంగా తగు చర్యలు చేపట్టాలని వారు కోరారు.

# మే 5న నిర్వహించే ధర్నాను జయప్రదం చేయండ




**ి - సిపిఎం నాయకులు**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : మే నెల ఐదవ తేదీన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ నాయకులు పెద్దన్న సీనియర్ నాయకులు ఎస్హెచ్ భాష తెలిపారు. ఈ సందర్భంగా వారు పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లాలో అనేకమంది పేదలు, దళితులు గిరిజనులు మైనారిటీలు వెనుకబడినటువంటి వర్గాల వారు ఇల్లు లేని వారు అనేక చోట్ల కొట్టాలు, గుడిసెలు వేసుకుని జీవనాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇటువంటి వారికి ప్రభుత్వం ఇంటి స్థలాలను మంజూరు చేసి, ఇండ్లను కట్టించాలని వారు తెలిపారు. జిల్లాలో 20 సంవత్సరాల కిందట మడకశిర లేపాక్షి ప్రాంతాలలో సెట్ రసాయన పేరుతో లేపాక్షి హట్టు పేరుతో వేల ఎకరాల పరిశ్రమల పేరుతో ప్రభుత్వం తీసుకున్నప్పటికీ ఇంతవరకు పరిశ్రమలు ఏర్పాటు చేయక రైతులు పరిశ్రమల్లో ఇచ్చిన భూములలో, అదే రైతు సాగు చేస్తున్నారు అని, వారికి ఆన్లైన్లో రైతుల పేర్లు పొందుపరిచి పాసుబుక్కులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో త్రాగునీరు, రోడ్లు, వీధిలైట్లు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలాలు, హంద్రీనీవా పదివేల సెక్యులర్ సామర్థ్యంతో కాలువలు వెడల్పు చేయాలని తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని చెరువులకు నీటితో నింపి ఆయకట్టు ఏర్పాటు చేసి కాలువ లైనింగ్ పనులను ఆపి తదితర సమస్యల పైన కలెక్టర్ కార్యాలయం వద్ద మే 5వ తేదీన ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ ధర్నాలో అత్యధిక సంఖ్యలో ప్రజలు కార్మికులు, కర్షకులు హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శులు ఆదినారాయణ, హైదర్ వలీ, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుడి చిత్రపటానికి నివాళులర్పించిన మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో బాపూజి నగర్ కు చెందిన బి పెంచలయ్య మున్సిపాలిటీ రెగ్యులర్ కార్మికుడు ఇటీవల మృతి చెందారు. ఆదివారం న్యూ హుస్నాబాద్ లోని ఆయన స్వగృహం నందు వైకుంఠ సమారాధన కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ పాల్గొని పెంచలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తూ ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించే విధంగా చూస్తామని మున్సిపల్ కమిషనర్ తో ఫోన్లో వారి కుటుంబ సభ్యులతో మాట్లాడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుమో శీన, టిడిపి బీసీ సెల్ నాయకులు దుర్గా నవీన్, పాత్రికేయులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.